# సామెతలు 31వ అధ్యాయము

రాజైన లెమూయేలు మాటలు, అతని తల్లి అతనికుపదేశించిన దేవోక్తి,

2 నా కుమారుడా, నేనేమందును? నేను కన్న కుమారుడా, నేనేమందును? నా మ్రొక్కులు మ్రొక్క కనిన
కుమారుడా, నేనే మందును?

3 నీ బలమును స్త్రీలకియ్యకుము రాజులను నశింపజేయు స్త్రీలతో సహవాసము చేయకుము

4 ద్రాక్షారసము త్రాగుట రాజులకు తగదు లెమూయేలూ, అది రాజులకు తగదు మద్యపానాసక్తి
అధికారులకు తగదు

5 త్రాగినయెడల వారు కట్టడలను మరతురు దీనులకందరికి అన్యాయము చేయుదురు

6 ప్రాణము పోవచున్నవానికి మద్యమునియ్యుడి మనోవ్యాకులముగలవారికి ద్రాక్షారసము నియ్యుడి

7 వారు త్రాగి తమ పేదరికము మరతురు తమ శ్రమను ఇక తలంచకుందురు

8 మూగవారికిని దిక్కులేనివారికందరికిని న్యాయము జరిగింపుము.

10 గుణవతియైన భార్యదొరుకుట అరుదు అట్టిది ముత్యముకంటె అమూల్యమైనది

11 ఆమె పెనిమిటి ఆమెయందు నమ్మికయుంచును అతని లాభప్రాప్తికి వెలితి కలుగదు

12 ఆమె తాను బ్రదుకు దినములన్నియు అతనికి మేలు చేయును గాని కీడేమియు చేయదు

13 ఆమె గొఱ్ఱెబొచ్చును అవిసెనారను వెదకును తన చేతులార వాటితో పనిచేయును

14 వర్తకపఒ ఓడలు దూరమునుండి ఆహారము తెచ్చునట్లు ఆమె దూరమునుండి ఆహారము తెచ్చుకొనును

15 ఆమె చీకటితోనే లేచి, తన యింటివారికి భోజనము సిద్ధపరచును తన పనికత్తెలకు బత్తెము ఏర్పరచును

16 ఆమె పొలమును చూచి దానిని తీసికొనును తాము కూడబెట్టిన ద్రవ్యము పెట్టి ద్రాక్షతోట
యొకటి నాటించును

17 ఆమె నడికట్టుచేత నడుము బలపరచుకొని, చేతులతో బలముగా పనిచేయును

18 తన వ్యాపారలాభము అనుభవముచే తెలిసికొనును రాత్రివేళ ఆమె దీపము ఆరిపోదు

19 ఆమె పంటెను చేత పట్టుకొనును, తన వ్రేళ్లతో కదురు పట్టుకొని వడుకును

20 దీనులకు తన చెయ్యి చాపును. దరిద్రులకు తన చేతులు చాపును

21 తన యింటివారికి చలి తగులునని భయపడదు. ఆమె యింటివారందరు రక్తవర్ణ వస్త్రములు
ధరించినవారు

22 ఆమె పరుపులను సిద్ధపరచుకొనును. ఆమె బట్టలు సన్ననని నారబట్టలు రక్తవర్ణపు వస్త్రములు

23 ఆమె పెనిమిటి దేశపు పెద్దలతోకూడ కూర్చుండును. గవిని యొద్ద పేరుగొనినవాడైయుండును

24 ఆమె నారబట్టలు నేయించి అమ్మును

25 నడికట్లను వర్తకులకు అమ్మును. బలమును ఘనతయు ఆమెకు వస్త్రములు. ఆమె రాబోవు కాలము
విషయమై నిర్భయముగా ఉండును

26 జ్ఞానము కలిగి తన నోరు తెరచును. కృపగల ఉపదేశము ఆమె బోధించును

27 ఆమె తన యింటివారి నడతలను బాగుగా కనిపెట్టును. పనిచేయకుండ ఆమె భోజనము చేయదు

28 ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు

29 –చాలామంది కుమార్తెలు పతివ్రతాధర్మము ననుసరించి యున్నారుగాని, వారందరిని నీవు మించినదానవు
అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును

30 అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము. యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ
కొనియాడబడును

31 చేసిన పనినిబట్టి అట్టిదానికి ప్రతిఫలమియ్యదగును. గవునులయొద్ద ఆమె పనులు ఆమెను కొనియాడును.

# Proverbs 31

1The words of king Lemuel, the prophecy that his mother taught him.

2What, my son? and what, the son of my womb? and what, the son of my vows?

3Give not thy strength unto women, nor thy ways to that which destroyeth kings.

4It is not for kings, O Lemuel, it is not for kings to drink wine; nor for princes strong drink:

5Lest they drink, and forget the law, and pervert the judgment of any of the afflicted.

6Give strong drink unto him that is ready to perish, and wine unto those that be of heavy hearts.

7Let him drink, and forget his poverty, and remember his misery no more.

8Open thy mouth for the dumb in the cause of all such as are appointed to destruction.

9Open thy mouth, judge righteously, and plead the cause of the poor and needy.

10Who can find a virtuous woman? for her price is far above rubies.

11The heart of her husband doth safely trust in her, so that he shall have no need of spoil.

12She will do him good and not evil all the days of her life.

13She seeketh wool, and flax, and worketh willingly with her hands.

14She is like the merchants' ships; she bringeth her food from afar.

15She riseth also while it is yet night, and giveth meat to her household, and a portion to her maidens.

16She considereth a field, and buyeth it: with the fruit of her hands she planteth a vineyard.

17 She girdeth her loins with strength, and strengtheneth her arms.

18 She perceiveth that her merchandise is good: her candle goeth not out by night.

19 She layeth her hands to the spindle, and her hands hold the distaff.

20 She stretcheth out her hand to the poor; yea, she reacheth forth her hands to the needy.

21 She is not afraid of the snow for her household: for all her household are clothed with scarlet.

22 She maketh herself coverings of tapestry; her clothing is silk and purple.

23 Her husband is known in the gates, when he sitteth among the elders of the land.

24 She maketh fine linen, and selleth it; and delivereth girdles unto the merchant.

25 Strength and honour are her clothing; and she shall rejoice in time to come.

26 She openeth her mouth with wisdom; and in her tongue is the law of kindness.

27 She looketh well to the ways of her household, and eateth not the bread of idleness.

28 Her children arise up, and call her blessed; her husband also, and he praiseth her.

29 Many daughters have done virtuously, but thou excellest them all.

30 Favour is deceitful, and beauty is vain: but a woman that feareth the LORD, she shall be praised.

31 Give her of the fruit of her hands; and let her own works praise her in the gates.